

# ఇది మా సంస్థ చేస్తున్న పెను సాహసం

'కల్కి యానిమేషన్ వరల్డ్ కోసం ఒక చిన్న ఎంట్రీగా మేం తయారు చేసిన గ్లింప్స్.. మరో ఆరు గంటల్లో ప్రపంచమంతా చూడబోతున్నది. గత నాలుగేళ్లుగా ఈ సినిమాకోసం పనిచేస్తున్నాం. సినిమాకంటే ముందే యానిమేషన్ సిరీస్‌ను విడుదల చేయడం మా సంస్థ చేస్తున్న పెను సాహసం' అన్నారు దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ వరల్డ్ మూవీ 'కల్కి2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అమితాబ్, కమల్ హాసన్, దీపిక పదుకొనే, దిషా పటానీ లాంటి టాప్ స్టార్స్ భాగమైన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా సినిమా కంటే ముందు యానిమేషన్ సిరీస్‌ని మేకర్స్ విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా 'బుజ్జి అండ్ భైరవ' యానిమేషన్ సిరీస్ ట్రైలర్‌ను గురువారం హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఇంకా దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ– 'ఈ యానిమేషన్ సిరీస్ అనేది నిజంగా కొత్త ప్రయత్నం. 'చోటా భీమ్'తో పాటు ఎన్నో యానిమేషన్ సిరీస్‌లను రూపొందించిన గ్రీన్ గోల్డ్ సంస్థతో కలిసి ఈ సిరీస్‌ను రూపొందించాం. ఈ 'కల్కి 2898ఏడీ' నిర్మాణం వల్ల వైజయంతీ ఆటోమొబైల్స్, వైజయంతీ యానిమేషన్, వైజయంతీ మూవీస్.. ఇలా మూడు డిఫరెంట్ కంపెనీలను నడిపించామని సగౌరవంగా తెలియజేస్తున్నా' అని తెలిపారు దర్శకుడు నాగ్‌అశ్విన్.

# భయం, అత్యాశ, కుట్ర.. తెచ్చిన తంటా



'వినాయకుడి విగ్రహం చుట్టూ తిరిగే కథ ఇది. ఇందులో అన్నీ గ్రే కేరక్టర్స్ ఉంటాయి. హీరోయిన్ మాత్రమే మంచి అమ్మాయి. కథ హైదరాబాద్ నేపథ్యంగా మొదలై కర్నూల్ నేపథ్యానికి షిఫ్ట్ అవుతుంది. స్క్రీన్‌ప్లే బేస్డ్‌గా సాగే సినిమా ఇది. మరో రెండేళ్ల తర్వాత ఈ కథను తెరపైకి తెచ్చినా కొత్తగానే ఉంటుంది.' అంటున్నారు దర్శకుడు ఉదయ్‌శెట్టి. ఆయన దర్శకత్వంలో రూపొందిన సినిమా 'గం గం గణేశా'. ఆనంద్ దేవరకొండ కథానాయకుడు. ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక కథానాయికలు. కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించిన ఈ సినిమా రేపు శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడారు. ' ఇప్పటివరకూ బోయ్ నెక్ట్స్ డోర్ తరహా పాత్రలు చేసిన ఆనంద్ దేవరకొండ తొలిసారి ఈ సినిమాలో గ్రే షేడ్స్ ఉన్న పాత్ర చేశారు. ఫంకీగా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తాడు. అనుకున్నదానికంటే అద్భుతంగా నటించాడు కూడా. ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉన్నా ప్రత్యేకించి ప్రేమకథ అంటూ ఉండదు. ప్రయాణంలో భాగంగా ఇద్దరు కలుస్తారు. వాళ్లవి కూడా కీ రోల్సే. ఇక వెన్నెల కిశోర్ పాత్ర సినిమాకే హైలైట్.' అని తెలిపారు. ఇంకా చెబుతూ 'భయం, అత్యాశ, కుట్ర ఇవి అందరిలో ఉన్నా.. కొందరిలో ఎక్కువగా ఉంటాయి. ఆ లక్షణాలు కొందరు మనుషులను ఎలాంటి పరిస్థితులవైపు నడిపించాయి? అనే ప్రశ్నకు సమాధానమే 'గం గం గణేశా'.' అని చెప్పారు ఉదయ్ శెట్టి.



# నా కోరిక సత్యభామ తీర్చింది

' 'సత్యభామ' నా కెరీర్‌లో కొత్త ప్రయత్నం. ఇలాంటి పాత్ర చేయడం ఇదే ప్రథమం. ఈ కథలో కొత్త ఎమోషన్స్ ఉన్నాయి. ఫస్ట్‌టైమ్ నా కెరీర్‌లో భారీ యాక్షన్ సీన్స్ చేశాను. చాలా కష్టపడి స్టంట్స్ చేశాను. ఇందులోని నా పాత్ర పర్సనల్ లైఫ్, ప్రొఫెనల్ లైఫ్ రెండూ బ్యాలెన్స్ చేస్తుంటుంది. రియల్‌లైఫ్‌లో నేను చేస్తున్నది కూడా అదే. ఈ సినిమా మేకింగ్ టైమ్‌లో ఓ పెద్ద పోలీస్ ఆఫీసర్‌ని కలిశాను. ఆయన క్రిమినల్ యాక్టివిటీస్ గురించి వివరంగా చెప్పారు. ఆయన చెప్పిన అంశాలనే ఈ కథలో భాగం చేశాం. పూర్తిస్థాయి యాక్షన్ సినిమా చేయాలనే నా కోరిక 'సత్యభామ'తో తీరింది.' అని కాజల్ అగర్వాల్ అన్నారు. ఆమె ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మాతలు. జూన్ 7న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాజల్ మాట్లాడింది. యాక్షన్, ఎమోషన్స్ కలగలసిన కథాంశంతో తెరకెక్కిన సినిమా ఇదని, ఓ కేసును పర్సనల్‌గా తీసుకొని ఇన్వెస్టిగేషన్ చేస్తున్న ఓ పోలీస్ ఆఫీసర్, ఆ కేసు విషయంలో ఎమోషనల్ అవుతుంది. చివరకు ఆ కేసును జస్టిస్ చేయగలిగిందా లేదా? అనేది ఈ సినిమా కథ అని, కాజల్‌లోని కొత్త కోణాన్ని ఇందులో చూస్తారని దర్శకుడు చెప్పారు. ఇంకా నిర్మాతలు కూడా మాట్లాడారు.

# ఇన్నాళ్ల నా సినిమాలన్నీ ఒకెత్తు.. ఈ సినిమా ఒకెత్తు..



**విశ్వక్‌సేన్** హీరోగా రూపొందిన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'.కృష్ణచైతన్య దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించిన విషయం తెలిసిందే. సినిమా నేడు (శుక్రవారం) విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్‌సేన్, నిర్మాతల్లో ఒకరైన సూర్యదేవర నాగవంశీ మీడియాతో ఇంటరాక్ట్ అయ్యారు. 'ఈ కథలోని భావోద్వేగాలను ప్రేక్షకులకు నిజాయితీగా పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతోనే ట్రైలర్‌లో కొన్ని ఇబ్బందికరమైన సంభాషణలు చేర్చడం జరిగింది. సినిమాలో వాటిని మ్యూట్ చేశాం. కథ విన్నప్పుడు ఇది కేవలం యువతరం సినిమా అనుకున్నా. కానీ ఫైనల్ కాపీ చూశాక తెలిసింది.. ఇది అందరూ చూడాల్సిన సినిమా అని. కమర్షియల్ అంశాలు ఉంటేనే కొత్తగా ఉంటుందీ సినిమా. ఇందులో గోదావరి యాస మాట్లాడాను. ఎవ్వరూ నన్ను వేలెత్తి చూపించకూడదని ఒకటి పది సార్లు జాగ్రత్తగా చూసుకొని సంభాషణలు పలికాను. ఇప్పటి దాకా నేను చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తయితే.. ఈ సినిమా ఒకెత్తు. ఇన్నాళ్ల నా నటన కేవలం ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా రేపు చూడబోతున్నారు. ఇందులో వయసుకు మించిన పాత్ర చేశాను. ఇందులో నా పేరు లంకల రత్న. దీనికి సీక్వెల్ కూడా ఉంది. అది కూడా నేనే చేస్తా' అని తెలిపారు విశ్వక్‌సేన్. తెలుగులో ఇదొక కొత్త ఫార్ములా అని, గోదావరి ప్రాంతానికి చెందిన లంకల రత్న అనే స్లమ్ కుర్రాడు, రాజకీయాలను వాడుకొని ఎలా ఎదిగాడు అనేదే ఈ సినిమా కథ అని, కమర్షియల్ అంశాలు ఉంటూనే, ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యేలా సినిమా ఉంటుందని నాగవంశీ తెలిపారు. సాంకేతికంగా కూడా సినిమా నెక్ట్స్ లెవల్లో ఉంటుందని, యువన్ శంకర్‌రాజాను సంగీత దర్శకుడిగా ఎందుకు తీసుకున్నామో ఈ సినిమా చూశాక అందరికీ తెలుస్తుందని నాగవంశీ చెప్పారు.




# 'కార్తికేయ' సూపర్ స్టార్ అవుతాడు

**- శర్వానంద్**

**'కార్తికేయ** ఆల్‌రౌండ్. యాక్షన్, ఎమోషన్, కామెడీ అన్ని జానర్స్ చేయగల నటుడు. తను తప్పకుండా సూపర్‌స్టార్ అవుతాడు' అని హీరో శర్వానంద్ నమ్మకం వెలిబుచ్చారు. కార్తికేయ గుమ్మకొండ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'భజేవాయువేగం'. ఐశ్వర్య మీనన్ కథానాయిక. ప్రశాంత్‌రెడ్డి దర్శకుడు. ప్రతిష్టాత్మక యూవీ క్రియేషన్స్ సమర్పణలో, యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం సెన్సార్ యు/ఏ సర్టిఫికెట్ పొందినది. నేడు (శుక్రవారం) సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కి అతిథిగా విచ్చేసిన శర్వా ఇంకా మాట్లాడుతూ ' ఈ టీమ్‌లో చాలామందితో పనిచేశాను. దర్శకుడు ప్రశాంతే ఈ సినిమాకు నిజమైన హీరో. తనెప్పుడు మాస్ మాస్ అని కలవరిస్తాడు. ఆ తరహా కథలే రాస్తాడు. తను 'రన్ రాజా రన్' డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశాడు. అప్పుడే అనుకున్నా ఇతను పెద్ద డైరెక్టర్ అవుతాడని. కచ్చితంగా అందరూ మెచ్చే సినిమాగా ఈ 'భజే వాయువేగం' నిలుస్తుంది అని శర్వానంద్ నమ్మకంగా చెప్పారు. ' ఎలాంటి కథకోసం ఇన్నాళ్లూ ఎదురు చూశానో, అలాంటి కథే 'భజేవాయువేగం'. ముందు దర్శకుడు ప్రశాంత్‌రెడ్డికి థ్యాంక్స్. 'ఆర్ఎక్స్ 100' తర్వాత ఆ స్థాయి విజయం రాలేదు. ఆ లోటు ఈ సినిమా తీర్చేస్తుంది' అని కార్తికేయ అన్నారు. అన్నీ కుదిరిన సినిమా 'భజేవాయువేగం' అని చెబుతూ.. సహకరించిన అందరికీ దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అతిథులుగా విచ్చేసిన మేర్లపాక గాంధీ, వశిష్ఠ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఇంకా చిత్రయూనిట్ సభ్యులంతా మాట్లాడారు.

# టాప్‌క్లాస్ యాక్షన్ సీక్వెన్స్‌తో 'హరోంహర'



'ఇండియన్ స్క్రీన్ మీద 'హరోం హర' లాంటి సినిమా ఇప్పటివరకూ రాలేదు. ఇందులో నా పేరు సుబ్రహ్మణ్యం. వృత్తి గన్ స్మిత్. కేరక్టర్ ఎదిగేకొద్దీ రకరకాల గన్స్, ల్యాండ్‌మైన్స్, రాకెట్ లాంచర్స్.. ఇలా చాలా తయారు చేస్తాడు. సింగిల్ లైన్లో చెప్పాలంటే జేమ్స్‌బాండ్ ఇన్ కుప్పం. మన పక్కింటి కుర్రాడికి గన్ తయారు చేసే నాలెడ్జ్ వుంటే తను ఎలా తయారు చేస్తాడనే తరహాలో ఆసక్తికరంగా సాగుతుందీ సినిమా. ఈ గన్స్ విషయంలో దర్శకుడు చాలా రీసెర్చ్ చేశారు. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్ టాప్ క్లాస్‌లో వుంటాయి. ఈ సినిమా కోసం ఓ ప్రత్యేకమైన ప్రపంచాన్నే సృష్టించాడు దర్శకుడు జ్ఞానసాగర్.' అన్నారు హీరో సుధీర్‌బాబు. ఆయన హీరోగా రూపొందిన చిత్రం 'హరోంహర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకుడు. సుమంత్ జి.నాయుడు నిర్మాత. సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన దర్శకులు అనిల్ రావిపూడి, సంపత్‌నంది, నిర్మాతలు కె.ఎల్.దామోదరప్రసాద్, బెక్కెం వేణుగోపాల్ చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. ఇంకా కథానాయిక మాళవిక శర్మతో పాటు చిత్ర యూనిట్ మొత్తం మాట్లాడారు.










